CHILD FRIENDLY MODEL QUESTION PAPER

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - 1

## మాదిరి ప్రశ్నా పత్రము - భౌతిక శాస్త్రము

## తరగతి - 10

కాలం : 2 గం. 45 ని. | పార్టు - A & B | గరిష్ట మార్కులు : 40

---

**సూచనలు** :

1. ఈ ప్రశ్న పత్రంలో పార్టు - A, పార్టు - B విభాగాలు ఉంటాయి.
2. పార్టు - A మూడు సెక్షన్‌లుగా ఉంటుంది. పార్టు - B ఒక సెక్షన్‌గా ఉంటుంది.
3. పార్టు - A నందలి ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రం లోనూ,
   పార్టు - B నందలి ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రం లోనూ వ్రాయాలి.
4. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.
   వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.
5. మొదటి 15 ని. ప్రశ్న పత్రాన్ని చదవడానికి మరియు తరువాత
   2 గం. 30 ని. సమాధానములు వ్రాయడానికి కేటాయించాలి.

---

కాలం : 2 గం. | పార్టు - A | గరిష్ట మార్కులు : 30

### SECTION – I

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com

**సూచనలు** :

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు సమాధానమును ఒకటి లేదా రెండు వాక్యాలలో వ్రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు $4 \times 1 = 4$ మార్కులు

1. f నాభ్యంతరం అయితే కటక సూత్రము : $\frac{1}{f} = \frac{1}{v} - \frac{1}{u}$

   ఈ సూత్రం నందు u మరియు v లు వేటిని తెలియజేస్తాయి.

2. నీలి రంగులో ఉన్న కాపర్ సల్ఫేట్ స్ఫటికాలను టెస్ట్ ట్యూబ్ నందు తీసికొని వేడి చేస్తే ఏమగును ? ఎందుకు ?

3. ఈ దిగువ పట్టికలో సమాచారాన్ని పరిశీలించండి.

| | కిరోసిన్ | మంచు | నీరు |
|---|---|---|---|
| విశిష్టోష్ణం (కేలరీ/గ్రాం. $^{o}C$) | 0.5 | 0.5 | 1 |

   ఈ దిగువ ప్రశ్నకు సమాధానమును వ్రాయండి.

   (i) $1^{o}C$ ఉష్ణోగ్రత పెరగడానికి పై పదార్థాలలో ఏది ఎక్కువ సమయం తీసుకుంటుంది ?

4. లోహాలు క్షయం చెందడం వలన వాటిపై రంగు పూత ఏర్పడడాన్ని మీరు నిత్య జీవితంలో గమనించి ఉంటారు. అటువంటి సందర్భాలను రెండింటిని తెల్పండి. ఆయా సందర్భాలలో ఏ లోహాలపై ఏ రంగులో పూతలు ఏర్పడినాయో తెలియజేయండి.



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

## SECTION – II

**సూచనలు** : 1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు సమాధానమును కనీసం రెండు వాక్యాలలో వ్రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 5 × 2 = 10 మార్కులు

5. $CaCO_3 \rightarrow CaO + CO_2$

ఈ రసాయన సమీకరణం సూచించే చర్య ఎందుకు రసాయన వియోగ చర్య అయినదో ? రేష్మకు సరిగా అర్థం కాలేదు. రేష్మకు ఈ చర్య రసాయన వియోగ చర్య అని అర్థం అయ్యేలా చేయుటకు ఏవైనా రెండు ప్రశ్నలను తయారు చేయండి.

6. వాహనాల రియర్ వ్యూ మిర్రర్ గా పుటాకార దర్పణాన్ని ఉపయోగించరు కదా ! పుటాకార దర్పణాన్ని రియర్ వ్యూ మిర్రర్ గా ఉపయోగిస్తే కలిగే ఇబ్బందులను ఊహించి వ్రాయండి.

7. ఈ దిగువ పేరాను చదవండి.

రోడ్డు ఉపరితలానికి దగ్గరగా ఉన్న వేడి గాలి కంటే పైన ఉన్న చల్లగాలి వక్రీభవన గుణకం ఎక్కువ కనుకపైన ఉండే సాంద్రతరమైన చల్లని గాలి కంటే క్రింద ఉండే విరళమైన వేడి గాలిలో కాంతి వేగంగా ప్రయాణిస్తుంది.

దిగువ ప్రశ్నలకు సమాధానాలను వ్రాయండి.

(i) ఉష్ణోగ్రత పెరిగే కొలది గాలి వక్రీభవన గుణకం ఏమవుతుంది ?

(ii) ఉష్ణోగ్రత తగ్గే కొలది గాలిలో కాంతి వేగం పెరుగుతుందా ? లేదా తగ్గుతుందా ?

8. ఈ దిగువ పట్టికలో సమాచారాన్ని పరిశీలించండి.

| | పాలు | రక్తం | గ్యాస్ట్రిక్ రసం | మిల్క్ ఆఫ్ మెగ్నీషియా |
|---|---|---|---|---|
| $P^H$ విలువ | 6.6 | 7.4 | 1.2 | 10.6 |

ఈ దిగువ ప్రశ్నలకు సమాధానమును వ్రాయండి.

(i) ఆమ్ల ధర్మం గల మానవ శరీర ద్రవం ఏమిటి ?

(ii) ఎంటాసిడ్ ట్యాబ్లెట్లలో ఉపయోగించే పదార్థం ఏమిటి ?

9. నిత్య జీవితంలో గోళాకార దర్పణాలను ఏయే ప్రదేశాలలో చూస్తాము ? నాలుగు సందర్భాలను పేర్కొనండి.

## SECTION – III

**సూచనలు** : 1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు సమాధానమును కనీసం నాలుగు వాక్యాలలో వ్రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు 4 × 4 = 16 మార్కులు

10. ఈ దిగువ ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

(i) నీటి ఆవిరి నీరుగా మార్పు చెందే ప్రక్రియను ఏమంటారు ?

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

CHILD FRIENDLY MODEL QUESTION PAPER

(ii) నీటి ఆవిరి నీరుగా మార్పు చెందేటపుడు ఉష్ణం గ్రహించబడుతుందా ? లేదా విడుదల అవుతుందా ?

(iii) 100 $^{\circ}$C వద్ద గల 10 గ్రాముల నీటి ఆవిరి 100 $^{\circ}$C వద్ద గల 10 గ్రాముల నీరుగా మార్పు చెందేటపుడు ఉష్ణ శక్తిలో మార్పు ఎంత ?

**( OR )**

ఈ దిగువ వాటికి కారణాలను తెల్పండి.

(i) నీటితో నిండి ఉన్న బీకరులో కొంత కోణంతో ముంచిన ఖాళీ టెస్ట్ ట్యూబ్ మెరుస్తున్నట్లుగా కనబడును. ఎందుకు ?

(ii) నక్షత్రాలు మిణుకు మిణుకు మంటూ ప్రకాశిస్తుంటాయి. ఎందువల్ల ?

11. ఈ దిగువ ఇవ్వబడిన రసాయన సమీకరణం నుండి మీరు తెలుసుకున్న ఏవైనా నాలుగు అంశాలను పేర్కొనండి.

$$2\,Mg + O_2 \rightarrow 2\,MgO$$

**( OR )**

ఏదైనా ఆమ్ల ద్రావణం , ఈ దిగువన తెలిపిన సూచికలతో ఏ ప్రభావాన్ని చూపుతుందో తెలియజేయండి.

(i) నీలి లిట్మస్ కాగితం

(ii) ఎరుపు లిట్మస్ కాగితం

(iii) మిథైల్ ఆరంజ్

(iv) ఫినాప్తలీన్

12. మీకు ఇవ్వబడిన పుటాకార దర్పణం యొక్క నాభ్యంతరమును కనుగొనుటకు ఏదైనా ఒక కృత్యమును వివరించండి. అవసరమైన సామాగ్రిని దిగువ జాబిత నుండి ఎంపిక చేసుకొనుము.

V-స్టాండ్, పుటాకార దర్పణం, తెర, క్రొవ్వొత్తి, అగ్గి పెట్టె, మీటరు స్కేలు,

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com

**( OR )**

ఈ దిగువన ఇవ్వబడిన సామాగ్రిని ఉపయోగించి మీ ప్రయోగశాలలో రసాయన స్థానభ్రంశ చర్యను ఏ విధంగా పరిశీలిస్తారు ? ఈ కృత్య నిర్వహణకు మీరు అనుసరించే విధమును వివరించండి.

బీకరు, నీరు, కాపర్ సల్ఫేట్, ఇనుప మేకు, స్పాచులా, గాజు కడ్డీ

13. కుంభాకార కటకము యొక్క ప్రధానాక్షం పై C మరియు F ల మధ్య వస్తువును ఉంచిన యెడల ప్రతిబింబం రెండవ వైపున C కి ఆవల తెర మీద ఏర్పడుతుంది.
పై అంశమును వివరించేలా కిరణ చిత్రాన్ని గీయండి.

**( OR )**

ఒక శాంఖవ కుప్పెను తీసుకోవాలి. అందులో కొన్ని జింక్ ముక్కలను వేయాలి. రెండు రంధ్రాలు గల రబ్బరు బిరడాను అమర్చాలి. ఒక రంధ్రం లో థిసిల్ గరాటును, రెండో రంధ్రంలో వాయువాహక నాళం ను అమర్చాలి. గరాటు ద్వారా సజల హైడ్రోక్లోరిక్ ఆమ్లమును గరాటు అడుగు కొన మునిగేలా పోయాలి. వెలువడిన వాయువు నాళం ద్వారా బయటకు వస్తుంది. దానిని నిర్ధారించుటకు మండుతున్న అగ్గిపుల్లను వాయు వాహక నాళం మూతి వద్ద ఉంచాలి.
ఈ ప్రయోగాన్ని వివరించేలా ఒక అర్థవంతమైన చిత్రాన్ని గీయండి.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

## సంగ్రహణాత్మక మూల్యాంకనం - 1

## మాదిరి ప్రశ్నా పత్రము - భౌతిక శాస్త్రము

## తరగతి - 10

కాలం : 2 గం. 45 ని. పార్టు - A & B గరిష్ఠ మార్కులు : 40

కాలం : 30 ని. పార్టు - B గరిష్ఠ మార్కులు : 10

---

**సూచనలు** :

1. పార్టు - B నందలి అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు సంబంధించిన జవాబును సూచించు ఆంగ్ల పెద్ద అక్షరమును ప్రక్కన ఇవ్వబడిన బ్రాకెట్లలో వ్రాయాలి.
3. కొట్టి వేతలకు, దిద్దు బాట్లకు మార్కులు ఇవ్వబడవు.
4. అన్ని ప్రశ్నలకు మార్కులు సమానము

---

### SECTION – IV

**సూచనలు** :

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు $20 \times \frac{1}{2} = 10$ మార్కులు

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com

**14.** P అనే బీకరులో ఉన్న నీటి ఉష్ణోగ్రత $30\,^{\circ}C$. Q అనే బీకరులో ఉన్న నీటి ఉష్ణోగ్రత $40\,^{\circ}C$.

R అనే బీకరులో ఉన్న నీటి ఉష్ణోగ్రత $30\,^{\circ}C$. అయితే ఈ క్రింది వానిలో ఏది సత్యము ? [ ]

**A.** P మరియు Q లు ఉష్ణ సమతాస్థితిలో ఉన్నాయి

**B.** P మరియు R లు ఉష్ణ సమతాస్థితిలో ఉన్నాయి

**C.** P, Q మరియు R లు ఉష్ణ సమతాస్థితిలో ఉన్నాయి

**D.** దత్తాంశం అసంపూర్తిగా ఉంది కనుక సమతాస్థితిని నిర్ధారించలేము

**15.** పిన్ హోల్ కెమెరాలో ప్రతిబింబం ఈ విధంగా కనబడుతుంది. [ ]

**A.** ఎల్లప్పుడూ నిటారుగా కనిపిస్తుంది

**B.** ఎల్లప్పుడూ తలక్రిందులుగా కనిపిస్తుంది

**C.** వస్తువు దూరాన్ని బట్టి తలక్రిందులుగా లేదా నిటారుగా కనిపిస్తుంది

**D.** ఎల్లప్పుడూ పెద్ద పరిమాణంలో ఉండే ప్రతిబింబం కనబడుతుంది

**16.** గాజు యొక్క వక్రీభవన గుణకం 1.5. గాలిలో కాంతి $3 \times 10^8$ మీ/సె వేగంతో ప్రయాణిస్తుంది.

అయితే గాజులో కాంతి వేగము ఎంత ? [ ]

**A.** $2 \times 10^8$ మీ/సె **B.** $4 \times 10^8$ మీ/సె

**C.** $1.5 \times 10^8$ మీ/సె **D.** $2.5 \times 10^8$ మీ/సె

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

**17.** ఎండమావులు ఏర్పడుటకు కారణం [ ]

**A.** కాంతి పరావర్తనం చెందుట

**B.** కాంతి వక్రీభవనం చెందుట

**C.** కాంతి సంపూర్ణాంతర పరావర్తనం చెందుట

**D.** కాంతి పరావర్తనం గానీ వక్రీభవనం గానీ చెందుట

**18.** కటక తయారీ సూత్రమును గుర్తించండి. [ ]

**A.** $\frac{1}{f} = (n+1)\left(\frac{1}{R_1} + \frac{1}{R_2}\right)$

**B.** $\frac{1}{f} = (n-1)\left(\frac{1}{R_1} + \frac{1}{R_2}\right)$

**C.** $\frac{1}{f} = (n-1)\left(\frac{1}{R_1} - \frac{1}{R_2}\right)$

**D.** $\frac{1}{f} = (n+1)\left(\frac{1}{R_1} - \frac{1}{R_2}\right)$

**19.** ప్రతిబింబ ధర్మాలు (i) తలక్రిందులైన నిజ ప్రతిబింబం

(ii) నిటారైన మిథ్యా ప్రతిబింబం

(iii) పెద్ద పరిమాణం గల ప్రతిబింబం

(iv) చిన్న పరిమాణం గల ప్రతిబింబం

(v) సమాన పరిమాణం గల ప్రతిబింబం

20 సెం.మీ. ల నాభ్యంతరం కుంభాకార కటకం నుండి దాని ప్రధానాక్షం పై 40 సెం.మీ. ల దూరంలో ఒక వస్తువును ఉంచినపుడు, దాని ప్రతిబింబ ధర్మాలు .......... [ ]

**A.** (i), (v)

**B.** (ii), (iv)

**C.** (ii), (iii)

**D.** (i), (iii)

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

**20.** రసాయన సమీకరణాలను వ్రాసేటపుడు దిగువకు సూచించే బాణం గుర్తు (↓) .......... ను సూచిస్తుంది. [ ]

**A.** వెలువడిన వాయువు

**B.** ద్రవ పదార్థం

**C.** ఏర్పడిన అవక్షేపం

**D.** జల ద్రావణం

**21.** ఈ క్రింది వానిలో సరియైన వాక్యము కానిది. [ ]

**A.** హైడ్రోజన్ వాయువు వద్ద మండే అగ్గిపుల్లను ఉంచితే టప్ మనే శబ్దంతో ఆరిపోతుంది.

**B.** లెడ్ అయొడైడ్ పసుపు పచ్చ రంగులో ఉంటుంది.

**C.** కార్బన్ డయాక్సైడ్ ఉప్పు నీటి ద్రావణాన్ని పాలవలె తెల్లగా మారుస్తుంది.

**D.** స్వచ్ఛమైన బంగారమునకు చిలుము పట్టదు

**22.** చిప్స్ ప్యాకెట్ నందు చిప్స్ ఎక్కువ కాలం నిల్వ ఉండడానికి అందులో నింపే వాయువు [ ]

**A.** హైడ్రోజన్

**B.** నైట్రోజన్

**C.** కార్బన్ డయాక్సైడ్

**D.** ఆక్సిజన్

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

**23.** ఈ క్రింది వానిలో తుల్య సమీకరణం [ ]

**A.** $C_6H_{12}O_6 \rightarrow C_2H_5OH + CO_2$

**B.** $H_2 + O_2 \rightarrow H_2O$

**C.** $KClO_3 \rightarrow KCl + O_2$

**D.** $NH_3 + HCl \rightarrow NH_4Cl$

**24.** జతపరచండి :

| | |
|---|---|
| (i) ప్లాస్టర్ ఆఫ్ పారిస్ | (a) $CaSO_4.\frac{1}{2}H_2O$ |
| (ii) జిప్సం | (b) $CaSO_4.2H_2O$ |
| (iii) వంట సోడా | (c) $NaHCO_3$ |
| (iv) బట్టల సోడా | (d) $Na_2CO_3$ |

సరియైన సమాధానమును గుర్తించండి. [ ]

**A.** (i) – b, (ii) – a, (iii) – c, (iv) - d

**B.** (i) – a, (ii) – b, (iii) – d, (iv) - c

**C.** (i) – b, (ii) – a, (iii) – d, (iv) - c

**D.** (i) – a, (ii) – b, (iii) – c, (iv) – d

**25.** ఈ దిగువ పదార్థాలలో సువాసన సూచిక కానిది [ ]

**A.** బీట్ రూట్

**B.** ఉల్లి పాయ

**C.** లవంగం నూనె

**D.** వెనిల్లా ఎసెన్స్

IGNITE PHYSICS * THINK BETTER
ignitephysics.weebly.com

**26.** పదార్థాల ఫార్ములాలు:

(i) $H_2SO_4$ (ii) $NaOH$

(iii) $NaCl$ (iv) $KNO_3$

పై వాటిలో లవణ పదార్థాలను గుర్తించండి [ ]

**A.** (i), (ii)

**B.** (i), (ii), (iv)

**C.** (iii), (iv)

**D.** (i), (iii), (iv)

**27.** బలమైన ఆమ్లంలో $P^H$ కాగితం ఏ రంగులోకి మారుతుంది ? [ ]

**A.** ఎరుపు

**B.** నీలం

**C.** ఆకుపచ్చ

**D.** గులాబీ

**28.** ఘన పదార్థాల విశిష్టోష్ణమును కనుగొను ప్రయోగములో ఉపయోగించే పరికరం [ ]

**A.** స్ఫిగ్మో మానో మీటర్

**B.** అనిమో మీటర్

**C.** కెలోరీ మీటర్

**D.** లాక్టో మీటర్

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

**29.** కుంభాకార కటకమును ఉపయోగించి నాభ్యంతరం ను కనుగొను ప్రయోగములో కటకమును ఉంచే స్టాండు ఈ ఆకారంలో ఉంటుంది. [ ]

**A.** V  **B.** C

**C.** U  **D.** L

**30.** ఈ పేరాను చదివి తదుపరి ప్రశ్నకు సమాధానాన్ని గుర్తించండి.

రెండు ఉపరితలాలతో ఆవృతమైన పారదర్శక పదార్థం యొక్క రెండు తలాలూ లేదా ఏదో ఒక తలం వక్రతలమైతే ఆ పారదర్శక పదార్థాన్ని కటకం అంటారు.

ప్రశ్న : కటకము యొక్క గుర్తింపు చిహ్నాలు ఏవి ? [ ]

**A.** పారదర్శకత , రెండు వక్రతలాలు

**B.** రెండు ఉపరితలాలు, పారదర్శకత

**C.** పారదర్శకత , రెండు ఉపరితలాలలో కనీసం ఒక వక్రతలం

**D.** రెండు తలాలతో ఆవృతమై ఉండాలి, ఒక వక్రతలం ఉండాలి

**31.** మీథేన్ దహనానికి సంబంధించిన తుల్య రసాయన సమీకరణం

$CH_4 + 2O_2 \rightarrow CO_2 + 2H_2O$

మీథేన్ అణు భారం 16 యూనిట్లు, ఆక్సిజన్ అణు భారం 32 యూనిట్లు. అయితే 32 గ్రాముల మీథేన్ దహనానికి అవసరమైన ఆక్సిజన్ భారం ఎంత ? [ ]

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

**A.** 16 గ్రాములు  **B.** 32 గ్రాములు

**C.** 64 గ్రాములు  **D.** 128 గ్రాములు

**32.** P : సోడియం హైడ్రాక్సైడ్ ను ఎంటాసిడ్ ద్రావణంగా ఉపయోగించవచ్చును.

Q : సోడియం హైడ్రాక్సైడ్ ఒక బలహీన క్షారము

సరియైన దానిని ఎంపిక చేయుము : [ ]

**A.** P సత్యము , Q సత్యము P కి Q సరియైన వివరణ అవుతుంది

**B.** P సత్యము , Q సత్యము P కి Q సరియైన వివరణ కాదు

**C.** P సత్యము , Q అసత్యము

**D.** P అసత్యము , Q అసత్యము

**33.** ఇంటిలో బట్టలు ఉతికిన తర్వాత వాటిని ఆరవేస్తాము. అపుడు అవి తేమను కోల్పోతాయి. ఇందులో ఇమిడి ఉన్న ప్రక్రియ [ ]

**A.** భాష్పీభవనం  **B.** మరగడం

**C.** ద్రవీభవనం  **D.** సాంద్రీకరణం

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

# CLASS – X

# SUMMATIVE ASSESSMENT - 1

# MODEL QUESTION PAPER

# GENERAL SCIENCE PAPER – 1

# (PHYSICAL SCIENCE)

## ACADEMIC STANDARD WISE WEIGHTAGE TABLE

| Academic Standard | % of Weightage | Marks allotted |
|---|---|---|
| AS-1 | 40% | 16 |
| AS-2 | 10% | 04 |
| AS-3 | 15% | 06 |
| AS-4 | 15% | 06 |
| AS-5 | 10% | 04 |
| AS-6 | 10% | 04 |
| **TOTAL :** | **100%** | **40** |

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com

## QUESTION WISE WEIGHTAGE TABLE

| Type of Question | Number of Questions | Marks allotted |
|---|---|---|
| Essay Type Questions | 04 | 16 |
| Short Answer Questions | 05 | 10 |
| Very Short Answer Questions | 04 | 04 |
| Multiple Choice Questions | 20 | 10 |
| **TOTAL :** | **33** | **40** |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

# CHAPTER WISE WEIGHTAGE TABLE

| Name of the Chapter | ETQ | SAQ | VSAQ | MCQ | Marks Allotted (Maximum) |
|---|---|---|---|---|---|
| 1. Heat | $_{10}01^{\text{AS-1}}$ | * | $_{03}01^{\text{AS-4}}$ | $_{14}01^{\text{AS-1}}$ $_{28}01^{\text{AS-3}}$ $_{33}01^{\text{AS-6}}$ | $06\frac{1}{2}$ |
| 2. Chemical Reactions | $_{11}01^{\text{AS-1}}$ $_{12}01^{\text{AS-3}}$ | $_{05}01^{\text{AS-2}}$ | $_{04}01^{\text{AS-6}}$ | $_{20,21,22,23}04^{\text{AS-1}}$ $_{31}01^{\text{AS-4}}$ | $13\frac{1}{2}$ |
| 3. Reflection | $_{12}01^{\text{AS-3}}$ | $_{06}01^{\text{AS-2}}$ $_{09}01^{\text{AS-6}}$ | * | $_{15}01^{\text{AS-1}}$ | $08\frac{1}{2}$ |
| 4. Acids, Bases and Salts | $_{11}01^{\text{AS-1}}$ $_{13}01^{\text{AS-5}}$ | $_{08}01^{\text{AS-4}}$ | $_{02}01^{\text{AS-3}}$ | $_{24,25,26,27}04^{\text{AS-1}}$ $_{32}01^{\text{AS-6}}$ | $13\frac{1}{2}$ |
| 5. Refraction at Plane Surfaces | $_{10}01^{\text{AS-1}}$ | $_{07}01^{\text{AS-4}}$ | * | $_{16,17}02^{\text{AS-1}}$ | 07 |
| 6. Refraction at Curved Surfaces | $_{13}01^{\text{AS-5}}$ | * | $_{01}01^{\text{AS-1}}$ | $_{18,19}02^{\text{AS-1}}$ $_{29}01^{\text{AS-3}}$ $_{30}01^{\text{AS-4}}$ | 07 |
| **TOTAL :** | **04** | **05** | **04** | **20** | |

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

$_{\text{Question Number}}$ **Number of Questions** $^{\text{Academic Standard}}$



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

# BLUE PRINT

| Academic Standard | ETQ | SAQ | VSAQ | MCQ | Total Questions |
|---|---|---|---|---|---|
| **AS-1** | $_{10}\mathbf{01}^{P/P}$<br>$_{11}\mathbf{01}^{C/C}$ | * | $_{01}\mathbf{01}^{P}$ | $_{14,15,16,17,18,19}\mathbf{06}^{P}$<br>$_{20,21,22,23,24,25,26,27}\mathbf{08}^{C}$ | **17** |
| **AS-2** | * | $_{05}\mathbf{01}^{C}$<br>$_{06}\mathbf{01}^{P}$ | * | * | **02** |
| **AS-3** | $_{12}\mathbf{01}^{P/C}$ | * | $_{02}\mathbf{01}^{C}$ | $_{28}\mathbf{01}^{P}$<br>$_{29}\mathbf{01}^{P}$ | **04** |
| **AS-4** | * | $_{07}\mathbf{01}^{P}$<br>$_{08}\mathbf{01}^{C}$ | $_{03}\mathbf{01}^{P}$ | $_{30}\mathbf{01}^{P}$<br>$_{31}\mathbf{01}^{C}$ | **05** |
| **AS-5** | $_{13}\mathbf{01}^{P/C}$ | * | * | * | **01** |
| **AS-6** | * | $_{09}\mathbf{01}^{P}$ | $_{04}\mathbf{01}^{C}$ | $_{32}\mathbf{01}^{C}$<br>$_{33}\mathbf{01}^{P}$ | **04** |
| **TOTAL :** | **04** | **05** | **04** | **20** | **33** |

$_{\text{Question Number}}$**Number of Questions**$^{\text{Physics/Chemistry}}$

IGNITE PHYSICS
THINK BETTER
ignitephysics.weebly.com



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

# : మనవి :

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ మేథావి వర్గం వారు కారు. మనస్తత్వ శాస్త్రము గురించి విద్యాలోకానికి తెలియనిది కాదు. ఒక సాధారణ తరగతి గదిలో మేథావి వర్గం అనబడేవారు పది శాతమునకు మించి ఉండరు. మిగిలిన వారిలో తెలివిగలవారు, సాధారణమైన వారు, చదువులో వెనుకబాటు గలవారు ఉంటారని మన అందరికీ తెలుసు. అలా ఉంటేనే అది సాధారణ తరగతి గది. అలా లేకుండా ప్రస్తుత పోకడలను అనుసరించి తరగతిలో అందరికీ 90% మార్కులు పైబడి రావాలంటే అది అసాధారణ తరగతి అవుతుందే తప్ప సాధారణం కాదు. కామన్ గా వివిధ రకాల సామర్థ్యాలు గల విద్యార్థులకు నిర్వహించే ఎగ్జామ్ ప్రశ్న పత్రం విద్యార్థుల యొక్క ఇంటలిజెన్స్ ను పరిశోధించేదిగా ఉండకూడదు. వారిలో సామర్థ్యాలను అంచనా వేసేదిగా మాత్రమే ఉండాలి.

కానీ ప్రస్తుతం తయారు చేయబడుతున్న ప్రశ్న పత్రాలు తయారు చేస్తున్న వ్యక్తుల ప్రతిభను చాటి చెప్పేవిగా ఉంటున్నాయే తప్ప విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా ఉండడం లేదు. నేరుగా ప్రశ్నను ఇస్తే లేదా సుభంగా ప్రశ్నను ఇస్తే విద్యార్థి ఎక్కడ సమాధానం వ్రాసేస్తాడో అన్న భావనతో అర్థం లేకుండా మార్చడం, సందిగ్ధంగా ప్రశ్నలను ఇవ్వడం జరుగుతున్నదని భావించబడుతున్నది. రాష్ట్ర స్థాయిలో లక్షల సంఖ్యలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చూడడానికి వీలైన ప్రశ్న పత్రాన్ని తప్పులతోటి, ముద్రణ దోషాలతోటి ముద్రిస్తూ ఉండడాన్ని ఏమనుకోవాలి ? గతంలో ప్రశ్న పత్రం తయారీలో సులభ, మధ్యస్త, కఠిన ప్రశ్నల భారత్వ పట్టిక ఉండేది. దానిని ఎందుకు తొలగించినారో మరి !

పాఠ్య పుస్తకాలే కాదు, విద్యార్థి వ్రాయబోయే ప్రశ్న పత్రం కూడా విద్యార్థి నేస్తంగా ఉండాలి. అందమైన పాఠ్య పుస్తకం చదివినపుడు మాత్రమే ఆనందం పొంది ఎగ్జామ్ ను ఎదుర్కొనేటపుడు సునామీలో తలమునకలైనట్లుగా విద్యార్థికి పరిస్థితిని కల్పించరాదు. ప్రశ్నలకు సమాధానాలు వ్రాసేటపుడు కూడా విద్యార్థి ఆనందంగా వ్రాయగలిగేలా ప్రశ్నలను ఇచ్చినపుడు మాత్రమే విద్యావ్యవస్థ విద్యార్థి నేస్తం అవుతుంది తప్ప మరోమాట కాదు.

ఇందులో భాగంగా నేను ఈ **చైల్డ్ ఫ్రెండ్లీ మోడల్ క్వశ్చన్ పేపర్** ను తయారు చేశాను. ప్రశ్న పత్రం ఈ విధంగా ఉంటే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ ప్రశ్న పత్రం బట్టీ విధానాన్ని ప్రోత్సహించదు. అలాగని అతి సులువైన ప్రశ్నలు ఇవ్వలేదు. విద్యార్థికి తగిన సూచనను ఇస్తూ ఆలోచించి తన అనుభవాన్ని గుర్తుకు తెచ్చుకుని వ్రాసే విధంగా ఇవ్వబడినాయి ప్రశ్నలు.

ఇందులో కూడా తప్పులు మరియు ఒప్పులు ఉండవచ్చు. ఈ ప్రశ్న పత్రం పై మీ అభిప్రాయాలను మరియు విమర్శలను నిర్ద్వందంగా నాకు తెలియజేయగలరు.

ధన్యవాదములు

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com